విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఏఐటీయూసీ గుడివాడ నియోజవర్గ అధ్యక్షుడిగా శేషు

విశాలాంధ్ర-గుడివాడ : కార్మికులు పక్షాన పోరాటాలు చేసి హక్కుల కోసం నిరతరం కృషి చేయాలని ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ టి.తాతయ్య అన్నారు. స్థానిక ఎన్‌జివోహోమ్‌లో శనివారం రాత్రి కొఠారి నరసింహారావు ప్రాంగణంలో ఏఐటీయూసీ గుడివాడ నియోజవర్గ 4వ మహాసభలో ఏఐటీయూసీ గుడివాడ నియోజవర్గ నూతన కార్యవర్గని జిల్లా కన్వీనర్ తాతయ్య సమక్షంలో ఏర్పాటు చేశారు. ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడిగా గూడపాటి ప్రకాష్‌బాబు, అధ్యక్షుడిగా గుజ్జర్లమూడి శేషు, ప్రధాన కార్యదర్శిగా చింతలూరి సత్యనారయణ, కార్యదర్శిగా దుంపల వెంకటనరసింహారావు, కోశాధికారిగా మడుగుల రేశ్‌శివకుమార్, అఫిస్ బేరర్లుగా 5గురు సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘల నాయకులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలసిన యలవర్తి

విశాలాంధ్ర-గుడివాడ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆదివారం గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాముతో కలసి మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గుడివాడ పట్టణానికి ఇంత అభివృద్ధి చేసిన మీలాంటి వారు రాజకీయాల్లో క్రియాశీలకంగా లేకపోవడం పార్టీకి ఇబ్బంది అవుతుందన్నారు. నేటి నుండి గుడివాడ నియోజకవర్గంలో టిడిపి గెలుపు కృషి చేయాలని యలవర్తి శ్రీనివాసరావుతో అన్నారు. ఈ యలవర్తి మాట్లాడతూ గుడివాడలో టిడిపి అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.తులసీ తదితరులు పాల్గొన్నారు.

‘బరి’ తెగించారు!

- -జిల్లాలో కోడిపందాల కోలాహలం
- -పండుగ మాటున జూద క్రీడలు
- -చేతులు మారుతున్న లక్షలు
- -పోలీసుల హెచ్చరికలు భేఖాతర్

చల్లపల్లి మండలం వెలివోలు కోడిపందాల సందడి, వెలివోలులో కోడిపందాలు, దివిసీమలో కోడి పందాలు

విశాలాంధ్ర-చల్లపల్లి : సంక్రాంతి పర్వదినం వచ్చిందంటే చాలు అధికారులు ఎన్ని హెచ్చరికలు చేసినా నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో పందెం బరిలు మాత్రం ఎంచక్కా వెలిసిపోతాయి. ఆదివారం భోగి పర్వదినం రోజునే గ్రామాల్లో పందెం బరిలు వెలియటంతో పందెంరాయుళ్లు క్యూలు కట్టారు. ఆదివారం కూడా కావటంతో ప్రజలు పెద్దఎత్తున జూదాల్లో పాల్గొన్నారు. చల్లపల్లి మండలం వెలివోలు గ్రామంలో కరకట్ట దిగువన కోడిపందేల బరులు ఏర్పాటుచేశారు. దీంతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది.

దివిసీమలో

విశాలాంధ్ర-అవనిగడ్డ : సంక్రాంతి పండుగకు ముందు పోలీసులు జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేసిన హెచ్చరికలు నీటి మీద రాతలుగా మారాయి. జూద క్రీడలు నిర్వహించి తీరుతామని నిర్వాహకులు చెప్పిన మాటలే అక్షర సత్యాలుగా మిగిలాయి. దివిసీమ వ్యాప్తంగా మూడు రోజుల పాటు జూద క్రీడలు నిర్వహించేందుకు భారీ స్థాయిలో అనుమతులు ఇచ్చినట్లు తేటతెల్లం అవుతుంది. దివిసీమలోని అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లో పెద్ద ఎత్తున ఫ్లడ్ లైట్‌ల వెలుగులలో జూద క్రీడలు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేయడంతో కోడి పందాలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడలతో భోగి, సంక్రాంతి, కనుమ రోజులలో కోట్లాది రూపాయలు చేతులు మారే అవకాశం బహిరంగంగానే కనిపిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలు సైతం కోడి పందాలు తిలకించేందుకు కోడి పందాల బరుల్లో కుర్చీలలో ఆసీనులు అయ్యారు. కోడి పందాలు భారీ స్థాయిలో నిర్వహించడంతో కోడి వంతు నెత్తురు ఒడియడం తన వంతైంది. మొత్తం మీద ఫ్లడ్ లైట్ వెలుగులలో జూద క్రీడలు నిర్వాహకులకు మూడు పువ్వులు ఆరు కాయల్లా విరజిల్లుతున్నాయి.

కోటి సంతకాల సేకరణే లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : అంగన్వాడీల ఉద్యమానికి మద్దతుగా కోటి సంతకాల సేకరణ లక్ష్యం. వివరాల్లోకి వెళితే గత 33 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు తమ ఉద్యమానికి ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం లో భాగంగా ఆదివారం జగనన్నకు చెబుదాం పేరుతో కోటి సంతకాల సేకరణ లక్ష్యంగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు పబ్బాలు లేకుండా చంటి బిడ్డలతో ఆందోళన చేస్తున్న, ప్రభుత్వం డిమాండ్లు నెరవేర్చకపోవడం దారుణమని, సమస్యను ప్రజల వద్దకు తీసుకువెళ్లి ఒక్కొక్క అంగన్వాడీ కార్యకర్త తమ పరిధిలోని 300 ఇళ్లకు వెళ్లి సంతకాలు సేకరించి, మొత్తం కోటి సంతకాలు పూర్తయిన తర్వాత జగన్మోహన్ రెడ్డికి ఇవ్వాలని తీర్మానం చేసుకున్నామన్నారు. అంగన్వాడీలు బల్లల మీద కూర్చుంటున్నారని దుండగులు ఆ బల్లల్ని రోడ్డు పక్కకు పడవేశారు.

స్టేడియం కార్మికులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సామాజిక వేత్త డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) ఎన్‌టిఆర్ స్టేడియంలో పనిచేసే కార్మికులకు దుస్తులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో కార్మికులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాల్లో అతి ముఖ్యమైన పండుగ సంక్రాంతి పండుగన్నారు. మనతోపాటు పొరుగువారు కూడా సంతోషంగా ఉండాలని ఆలోచనతో కార్మికులకు నూతన వస్త్రాలు అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్‌కె వారియర్స్ షేక్ మీరాషరీఫ్, నూనే అయ్యప్ప, గంట ఆంజనేయులు, చరణ్‌తేజ్, దివిలి సురేష్, తదితరులు, పాల్గొన్నారు.

ఉత్కంఠగా ఎడ్ల బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), కొడాలి చిన్నిల ఆధ్వర్యంలో స్థానిక లింగవరం రోడ్డులోని కె క్వన్షన్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ టూ వైయస్సార్ జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన 4వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం సేద్య విభాగంలో జరుగుతున్న ప్రదర్శనను పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న పశుపోషకులకు అనిల్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ టూ వైయస్సార్ ట్రస్టు సభ్యులు వల్లురుపల్లి సుధాకర్, పాలడుగు రాంప్రసాద్, వల్లభనేని బానుప్రకాష్, వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

కీడు తొలగాలి ఏపీ వెలగాలి : కొనకళ్ల

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం: ఆంధ్రప్రదేశ్ కు పట్టిన కీడు తొలగాలి- రాష్ట్రం వెలగాలి అన్న నినాదంతో మాజీ పార్లమెంట్ సభ్యుడు కొన కళ్ళ నారాయణరావు ఇంటి వద్ద భోగి మంట వేసి, రాష్ట్ర సమస్యల ఫోటోలు, పత్రాలు, కాల్చి రాష్ట్ర ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి తన నియంత పోకడలకు రాష్ట్రాన్ని చీకటి పాలు చేశారని, రాష్ట్ర ప్రజలకు ఉత్తుత్తి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నెరవేర్చలేదని, అంతేకాకుండా రాష్ట్రంలో రాజ్యాంగ విరుద్ధంగా చీకటి జీవోలు తెచ్చి, రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను అణిచి వేశారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రంలో చీకటి వదిలి పోవాలంటే తప్పకుండా తెలుగుదేశం జనసేన కూటమితోనే సాధ్యమని అన్నారు. చీకటి జీవోలను, ఉత్పత్తి హామీలను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కొన కళ్ళ భుల్లయ్య, కిరణ్ గణపతి, చైతన్య గణపతి, బాబురావు, యార్లగడ్డ సీతారామయ్య, లుక్క రాఘవులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో నీళ్లు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి బస్టాండ్‌లో పారుతున్న నీరు అటు పాదచారులను, ఇటు వాహనదారులను ఇబ్బంది పాలు చేస్తోంది. గత నాలుగు ఐదు రోజులుగా ఈ విధంగా ఆ ప్రాంతంలో పైపు లీకై నీరు వృధాగా పోతున్నా దానికి సంబంధించిన యాజమాన్యం పట్టించుకోకపోవడంతో పలువురు వారి నిర్లక్ష్యానికి దర్పణం పడుతోందని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామపంచాయతీ దీనిపై స్పందించి తక్షణమేవిచారణ నిర్వహించి పైపులీకు సరి చేయించే విధంగా చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు సూచిస్తున్నారు.

34వ రోజుకు చేరిన అంగన్‌వాడి నిరసన దీక్షలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ కేంద్రమైన పామర్రు సెంటర్లో చేస్తున్న నిరసనల సమ్మెలో భాగంగా రిలే నిరాహార దీక్ష 34వ రోజుకు చేరిందని అంగనవాడి కార్యకర్తల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొడాలి ఉమారాణి ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన షోకాజ్ నోటీసులు జీవో 2 ఎస్మాస్ చట్టం ప్రతులను భోగిమంటలలో దహనం చేసినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో రత్నశ్రీ, పద్మజ, ఉమా, చిన్నారి, జ్యోతి, వాణి, తదితరులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛ చల్లపల్లి’ దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర-చల్లపల్లి : స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం దేశానికే ఆదర్శం అని విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు అన్నారు. డాక్టర్ డీఆర్కే ప్రసాద్.. డాక్టర్ పద్మావతిల నేతృత్వంలో చేపట్టిన స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం 3000 రోజులకు చేరిన సందర్భంగా ఆదివారం స్థానిక గంగులవారిపాలెం రోడ్లోని సన్ఫవర్ స్పెండర్ సిటీవద్ద జరిగిన కార్యక్రమంలో మాధవరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన స్వగ్రామం పెదమద్దాలి గ్రామానికి చెందిన వైద్యులు డీఆర్కే ప్రసాద్ స్వచ్ఛ ఉద్యమాన్ని కొనసాగిస్తున్న విషయం తెలుసుకుని చల్లపల్లికి వచ్చినట్లు తెలిపారు. ఒక రోజో, ఏడాదో కాకుండా మూడు వేల రోజులు స్వచ్ఛఉద్యమం కొనసాగించటం సామాన్యమైన విషయం కాదన్నారు. డీఆర్కే దంపతులు అంకితభావం, సేవాతత్వం, త్యాగం కారణంగానే ఇన్ని రోజులు కొనసాగించగలిగారన్నారు. వైద్యులుగా వారు సంపాదించిన ఆదాయాన్ని గ్రామానికి ఖర్చుచేయటం ఎంతో గర్వకారణమనీ, ఇలాంటి స్ఫూర్తివంతమైన ప్రయోగం ఇంకోటి ఉంటుందని అనుకోవటం లేదన్నారు. సర్పంచ్ కృష్ణకుమారి, అధికారులు, గ్రామస్థుల సహకారం అభినందనీయమనీ, డీఆర్కే దంపతుల అడుగుల్లో అడుగులు వేస్తూ స్వచ్ఛసేవ చేసే వారు ధన్యులని అభినందించారు. స్వచ్ఛ ఉద్యమానికి నాయకత్వం వహించిన డీఆర్కే. పద్మావతి దంపతులు ఆదర్శ సేవాభావానికి నిదర్శనమన్నారు. స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం గురించి నలుగురికీ చెప్పటం నాధర్మంగా భావిస్తాననీ, స్వచ్ఛాంధ్ర మిషన్ వారి సహకారం లభించేలా కృషిచేస్తానని తెలిపారు. చల్లపల్లిని సందర్శించటం మళ్లీ ప్రజాసేవలోకి వచ్చినట్లుగా అనిపిస్తోందన్నారు.

తొలుత డీఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ, స్వచ్ఛ ఉద్యమ ప్రస్థానాన్ని వివరించారు. స్వచ్ఛ కార్యకర్తల నిస్వార్థ శ్రమతో స్వచ్ఛ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ తోడ్పాటు, దాతల సహకారం, ప్రజల భాగస్వామ్యం మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సారధి డాక్టర్ పద్మావతి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి,కార్యదర్శి పి.వి.మాధవేంద్రరావు, ఏ.రాజేంద్రప్రసాద్, అడపా గురవయ్యలు ప్రసంగించగా, విశ్రాంత పీఈటీ దాసరి రామ్మోహనరావు, దాసరి స్నేహ, డాక్టర్ వరప్రసాద్, ప్రాతూరి శాస్త్రి, టి.సాంబశివరావు, మండవ బాలవర్ధిరావు, దాసి సీతారామరాజు, సబ్బినేని బోసు, తూము వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. తొలుత గంగులవారిపాలెం రోడ్లో విశ్రాంత సీఎస్ మొక్కను నాటి నీరుపోశారు.

‘కదలిరా’ విజయవంతం చేయండి : ఉమా

విశాలాంధ్ర-కూచిపూడి: ఈనెల 18వ తేదీన గుడివాడలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మొవ్వలో తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావడానికి కృషి సలపాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, సీనియర్ నాయకులు వీరంకివెంకట గురుమూర్తి, తాతినేని పూర్ణచంద్రరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామ లింగేశ్వర రావు, వీరంకి తులసీదాసు, యార్లగడ్డ శ్రీనివాసరావు, వీర్ల నరేష్,మండవ బుజ్జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందుగా దేవినేని యూత్ అధ్యక్షుడు పోతార్లంక రాము తో కలసి గ్రామంలో కుమారుడు కోడల్ని కోల్పోయిన రాము తల్లిని,కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రైతులకు ఉపయోగపడే జీఓలు అమలు చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : కార్పొరేటర్లకు భూమిని ఉచితంగా అప్పచెప్పడం కోసం ప్రభుత్వం భూ హక్కుల చట్టాన్ని (ఎపి టైటిలింగ్ యాక్ట్) అమల్లోనికి తీసుకువచ్చిందని ఈ చట్టంతో రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని ప్రభుత్వం నమ్మపలుకుతుందని, వాస్తవానికి ఇది రైతులకు, భూమి హక్కుదారులకు వ్యతిరేకంగా ఉందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం గాంధీక్షేత్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భోగి మంటలు నిర్వహించి ఈ భోగి మంటలలో జీవో నెం 572 పత్రాలను దహనం చేసి మండలి మాట్లాడారు. ఈ చట్టం పూర్తి స్థాయిలో అమల్లోనికి వస్తే రాజకీయంగా పలుకుబడి కలిగిన వారు అసైండ్ ల్యాండ్స్, పేదల భూములు తమకు అనుకూలమైన వారికి బదలాయించుకునే అవకాశం ఉందని భూ యజమానుల సమస్యలను హై కోర్టు వరకు తీసుకువెళ్ళి పరిష్కారం చేసుకోవడం సాధ్యపడదని,బిజెపి ప్రభుత్వం నీతి అయోగ్ కనుసన్నలలో రూపొందించిన చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తుందని,ప్రజలు అంతా ఈ చట్టాన్ని తిప్పి కొట్టాలని అప్పుడే మన భూమి మన చేతిలో ఉంటాయని ఈ జీవోను ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు పోరాటం చేయాలని మండలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు, బిసి నాయకులు మోగావత్తు గోపి, పార్టీ సీనియర్ నాయకులు మండలి రాంమోహన్‌రావు, బచ్చు రఘునాథ్, గుడివాక నరహరిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

‘రా కదలి రా’ బహిరంగ సభకు తరలిరావాలి : కాగిత

విశాలాంధ్ర-పెడన : ఈనెల 18వ తేదీన గుడివాడ పట్టణంలో నారా చంద్ర బాబు నాయుడు రా కదలి రా బహిరంగ సభలో కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆదివారం పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లా డుతూ కాబట్టి అందరూ ఆ రోజున ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గుడివాడ పట్టణంలో బాబు బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేసి అందుకు అవసరమైన బైకులు, వాహనాలు ఏర్పాటు చేసుకుని ర్యాలీగా బయలుదేరి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను) మాజీ వైస్ చైర్మన్ రహమాన్ బేగ్ (పూల బాబు) మాజీ కౌన్సిలర్లు బెజవాడ నాగరాజు, పరసా. సూర్యనారాయణ, బూసం. ఆనందరావు,కమ్మగంటి వెంకటేశ్వరరావు, వెలికట్ల ప్రసాద్, ఖదీర్, బొడ్డు దీక్ష, సేనాపతి అజయ్ కుమార్, ఖలీల్ బాషా, బాజీద్ బేగ్ , అయుబ్ ఖాన్, వాసా. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

గోదారంగనాథ స్వామికి పూజలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : గోదారంగనాథ స్వామి వార్లకు కోదండ రామాలయంలో భక్తులు సామూహిక పూజలు నిర్వహించారు. 3 వ వార్డులోని కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు క్రోవి శ్రీరామమూర్తి వేద మంత్రోచ్ఛారణల నడుమ ఆదివారం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రతి రోజు ఉదయం గత నెల రోజులుగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా రామనామ సంకీర్తన అత్యంత వైభవంగా జరుపగా, నన్నపనేని సత్యనారాయణ- కృష్ణ కుమారి దంపతులు గోదాదేవి, రంగనాథ స్వామి వార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు గోదారంగనాథ స్వామి వార్ల పూజలు, కళ్యాణంలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపాకటాక్షాలు పొందారు.

గోదా రంగనాధుల కళ్యాణం

విశాలాంధ్ర-చల్లపల్లి : ధనుర్మాసోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక శ్రీగరుడ ఆంజనేయ సహిత శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం గోదా రంగనాధుల కళ్యాణోత్సవం నయనానందకరంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు బృందావనం ధన్వంతరాచార్యులు నేతృత్వంలో వేదపండితులు కళ్యాణోత్సవాన్ని జరిపించారు. ప్రవాస భారతీయులు డా.దండమూడి రాజేంద్రప్రసాద్ జాన్సీలక్ష్మి దంపతులు పీటలపై కూర్చుని కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు వేల మందికి అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ ప్రతినిధులు మోపిదేవి ద్వారకానాథ్, పత్రి హనుమంతరావు, నూజెళ్ల బాబు, ఉప్పాల ఏడుకొండలు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక శ్రీఆర్యవైశ్య సంఘ భవనంలోని గీతామందిరంలో గోదాకృష్ణ కళ్యాణం జరిగింది. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు వాసవీక్లబ్ ప్రతినిధులు 150 మొక్కలను అందచేశారు. తమ్మన సతీష్ కుమార్, కొల్లిపర సాంబశివరావు, కొత్తన శ్రీను తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

తెలుగుజాతి ఔన్నత్యాన్ని నలుదిశలా చాటిన ఎన్టీఆర్ : మండలి

విశాలాంధ్ర-ఘంటసాల: తెలుగుజాతి ఔన్నత్యాన్ని నలుగు దిశల చాటిని మహనీయుడు నందమూరి తారక రామారావు అని మాజీ ఉపసభపతి మండల బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు మండల కేంద్రమైన ఘంటసాల లో ఎన్టీఆర్ ప్రాంగణం నందు ఎన్టీఆర్ వీరాభిమాని మూల్పురి వెంకటరావు ఆర్థిక సహకారంతో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేశారు. ఆ విగ్రహాన్ని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ గొర్రెపాటి విద్యా ట్రస్ట్ చైర్మన్ గొర్రెపాటి రంగనాథ బాబు సర్పంచ్ వెంకటేశ్వరమ్మ తో కలిసి ఆవిష్కరించారు. మాజీ ఉపసభాపతి మాట్లాడుతూ ఈ ప్రాంగణాన్ని ఇంత సుందరంగా తయారు చేయడంలో మాజీ జడ్పీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఉప సర్పంచ్ అయినపూడి భానుప్రకాష్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు బండి పరాత్పరరావు కృషి ఎనలేనిది అన్నారు. ఈ ప్రాంతానికి ఎన్టీఆర్తో ఎంతో అనుబంధం ఉందని తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన స్థానం తెలుగువారి హృదయాల్లో సుస్థిరమని ఆయన తెలిపారు. ఆయనతోపాటు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్ రామ్ రాజా తెలుగుదేశం సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్చంద్రబోస్, నాయకులు కాకుమను రంగారావు, గొర్రెపాటి శ్రీనివాసరావు, తుమ్మలచెర్ల మురళీకృష్ణ షోలే శ్రీనివాసరావు తదితరు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

చిన్నారులకు భోగి పళ్లు

విశాలాంధ్ర-అవనిగడ్డ : భోగి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు భోగి పళ్ళ మహోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించారు. మండల పరిధిలోని దక్షిణ చిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం నదీపాయల నడుమ వెలసిన బాలశివశంకర భగవాన్‌కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ళ మహోత్సవంలో 150 మంది చిన్నారులకు ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మి భోగి పళ్ళు పోసి ఆశీర్వచనాలను అందచేశారు. ఆలయ అర్చకులు కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి స్వామి వార్లకు నవవిధ అభిషేకాలు, అర్చనలు నిర్వహించి గోత్ర నామాలతో పూజలు జరిపారు. భక్తులు సుదీర్ఘ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి, కుమారస్వాముల వారికి పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి వారి పుట్టలో పసుపు, కుంకుమ, పాలు, పండ్లు పోసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు స్వయంగా పర్యవేక్షించగా భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

భోగి మంటల్లో ప్రభుత్వ నిర్ణయపత్రాలు

ఆస్తి హక్కును హరించే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుచేయాలి!! : బుడ్డి రమేష్ డిమాండ్

విశాలాంధ్ర-మైలవరం: ప్రజలు రాజ్యాంగ చట్ట బద్ద ఆస్తి హక్కును హరించే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్ డిమాండ్ చేశారు. ఈ చట్టంతో రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత ప్రశ్నార్థకం అవుతుందని, ప్రజల ఆస్తి సమాచారం, ఇతరుల చేతిలోకి వెళ్ళిపోయే ప్రమాదం ఉందని విమర్శించారు. పూర్వం జమిందార్ జాగీర్‌దారుల వ్యవస్థల రద్దు కొరకు భూ సంస్కరణల చట్టం అమలు కొరకు పోరాడి పేదల కొరకు భూపంపిణీ జరిగేలా సీపీఐ పోరాడిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 553సివిల్ కోర్టులు పరిష్కరించలేని భూ వివాదం కేసులను జిల్లాకు ఒకటి చొప్పున నియమిస్తే ట్రిబ్యునల్ పరిష్క రించడం సాధ్యమా అని ఆయన ప్రశ్నించారు. కనీసం మండల స్థాయి రెవెన్యూ అధికారులు తెలుగు సొంత రిజిస్ట్రేషన్ దస్తావేజులను చదివి వాటి లోని విషయ పరిజ్ఞానం తెలుసుకోవడం చేతకాక రాజకీయ ఒత్తిడులకు, అవినీతికి పాల్పడుతున్న నేటి స్థితిలో ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి శ్రీనివాసరావు, జి బాబురావు, యువజన నాయకుడు పి కార్తిక్,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్లోకి నెట్టేలా ప్రభుత్వ నిర్ణయాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను సమస్యల్లోకి నెట్టేలా పలు సందర్భాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయ పత్రాలను ఉపాధ్యాయులు ఆదివారం బోగిమంటల్లో దహనం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఉపాధ్యాయసంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోగా, అడిగితే అక్రమ నిర్బంధాలు, కేసులతో వేధింపులకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్, ఏలూరు జిల్లా కార్యదర్శులు టిసిహెచ్.సూర్యనారాయణ, పి.వీరకోటి, నాయకులు బివి.రామారావు, టి.బాలభాస్కరరావు, పి.సుబ్రహ్మణ్యం, కె.రవిబాబు, కె.విజయ్‌కుమార్, ఎం.చంద్రు తదితరులు పాల్గొన్నారు.

ఎస్మా జీవో పత్రాలు భోగి మంటల్లో వేసి నిరసన...

విశాలాంధ్ర- జగ్గయ్యపేట: పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం నిరసన కార్యక్రమంలో భాగంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో 34వ రోజు ఆదివారం అంగన్వాడీలు మరియు హెల్పర్ లు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బోగి పండుగ సందర్భంగా భోగి మంటలు వేసి ఆ మంటల్లో అంగన్వాడీలపై ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించిన నేపథ్యంలో ఆ ఎస్మా చట్టం ప్రతులను మంటల్లో వేసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా బాల బాలికలకు భోగి పండ్లు పోసి పిల్లలను దీవించారు. అనంతరం సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ. వెంకటేశ్వరరావు, ప్రజా సఘాల నాయకులు అంగన్వాడీలకు మద్దతు తెలిపారు.పలువురు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, బి రాము, రావేళ్ళ శేషు, వి వి రాంప్రసాద్, అంగన్వాడి యూనియన్ నాయకులు టి మధుకుమారి, అంజమ్మ, విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మీ, మేరి, లీల జానమ్మ, ఉమారాణి, ఖాజాబి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

తెలుగు సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి: మేయర్ భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ : సంక్రాంతి పర్వదినం తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. సీపీఐ 58వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో అమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులమతాలకతీతంగా అన్నదమ్ముల్లాగా వేడుకలు నిర్వహించకోవాలన్నారు. నగరవాసులు సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ రానున్న కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు మార్పును కోరాలని మంచి పరిపాలన దక్షత కలిగిన వారిని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వారిని ఎన్నుకోవాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీ రాజకీయ కార్యకలాపాలకే కాకుండా సేవా కార్యక్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటుందన్నారు. నగరంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. దానిలో భాగంగా సింగనగర్‌లో సంక్రాంతి సంబరాలను జరుగుతున్నాయని తెలిపారు. పాపులర్ గ్రూపు సంస్థల చైర్మన్ చుక్కపల్లి అరుణ్ కుమార్ ప్రసంగిస్తూ తన తండ్రి చుక్కపల్లి పిచ్చయ్య ఆశయ సాధన కోసం తమ సంస్థ పనిచేస్తుందని దానిలో భాగంగా సేవా కార్యక్రమాలలో ముందుంటామని తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను పురస్కరించుకుని పాపులర్ గ్రూపు సంస్థల సౌజన్యంతో మేయర్ చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, ప్రశాంతి హాస్పిటల్స్ అధినేత దాక్టర్ రవీంద్ర, ప్రశాంతి దంపతులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు:

భోగ పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్చిదిద్దిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. సంప్రదాయాలను, సామాజిక అంశాలను ప్రతిబింబించేలా ముగ్గులకు రంగుల అద్దారు. అనంతరం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు.

కోడిపందేలు-పేకాట!

- విజయవాడ చుట్టూ భారీగా బరులు
- భోగి రోజు ఉదయం నుంచే కోడి పందేలు ప్రారంభం
- పెద్ద ఎత్తున కాయ్ రాజా కాయ్, నంబర్ల ఆట, గుండాటలు
- తొలి రోజే రూ.కోట్లు చేతులు మారినట్లు అంచనా..

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): కోర్టు ఆదేశాలను భేఖాతరు చేస్తూ సంక్రాంతి సంప్రదాయం పేరిట విజయవాడ నగర శివారులో పెద్ద ఎత్తున కోడి పందేలు నిర్వహిస్తున్నారు. భోగి పండుగ రోజు ఉదయం నుంచే పందేలను ప్రారంభించారు. ఒకవైపు కోడి పందేలు, మరోవైపు పేకాట పెద్ద ఎత్తున

నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పక్కాగా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా కాయ్ రాజా కాయ్.. గుండాట, నంబర్ల ఆట వంటి ఇతర జూదాలు కూడా భారీగా నిర్వహిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో జనం కిటకిటలాడుతున్నారు. పశ్చిమ ఇబ్రహీంపట్నం, తుమ్మలపాలెం, అంబాపురం, కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి పాముల కాలువ ప్రాంతాల్లో భారీగా ఏర్పాట్లు చేసి కోడి పందేలు, పేకాట, ఇతర జూదాలు నిర్వహిస్తున్నారు. నున్నలో కోడి పందేలకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఒక పటమట పోలీసు స్టేషను పరిధిలోని రామలింగేశ్వర నగర్ లో కోడిపందేల బరుల ఏర్పాటుపై ఇంకా చర్చలు జరుగుతున్నాయి. అధికార పార్టీలోని రెండు వర్గాల మధ్య విభేదాల కారణంగా ఇక్కడ కోడి పందేలు ప్రారంభం కాలేదని తెలిసింది. ఇక్కడ కూడా సోమవారం ఉదయం నుంచి కోడి పందేలు, జూదాల నిర్వహిస్తామని నిర్వాహకులు చెబుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం కోడి పందేలు ఒకవైపు, టేబుళ్ల వేసి పేకాట నిర్వహిస్తున్నా పోలీసులు ఎక్కడా బరులవైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. దీంతో యథేచ్ఛగా పందెం

రాయిళ్లు చెలరేగిపోతున్నారు. తొలి రోజు కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు అంచనా. సోమ, మంగళవారాల్లో కోడి పందేల కంటే పేకాట ఎక్కువగా జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

రైతులకు నష్టం చేకూర్చే జీఓ 512 వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూ హక్కుల యాజమాన్య చట్టం (ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023) తీసుకువచ్చిందని ఈ చట్టం గత సంవత్సరం అక్టోబర్ 31 నుండి అమలులోకి. వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 512 ను జారీ చేయటం రైతాంగాన్ని మోసం చేయటమేనని అత్యంత ప్రమాదకరమైన చట్టాన్ని దొడ్డి దారిన తీసుకొని రావటం దుర్మార్గమని ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ తెలిపారు.రైతు సంఘాల సమాఖ్య పిలుపులో భాగంగా ఏ కొండూరు మండలం గొల్లమందల గ్రామంలో భోగి పండుగను పురస్కరించుకొని జీవో. నంబరు 512 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీవో కాపీలను భోగి మంటలలో దగ్ధం చేస్తూ నిరసన తెలిపారు.. ఈ కార్యక్రమంలో డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ మేధావులు న్యాయ నిపుణులు అన్ని ప్రజా సంఘాలు ఈ జీ.ఒ.వల్ల రైతులకు కలిగే నష్టాలు గ్రహించి ప్రభుత్వానికి తెలిపితే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, గతంలో భూస్థిరాస్తులు వివాదాలలో చిక్కుకుంటే వాటిని పరిష్కరించే అధికారం సివిల్ కోర్టులకు ఉండేదని ఇప్పుడు కోర్టుల పరిధి నుంచి తప్పించి రెవెన్యూ ట్రిబ్యునల్ అధికారులకు అప్పజెప్పడం సరైంది కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రైతు సంఘం నాయకులు దాడి ఆదినారాయణ.కారుమంచి నరసింహారావు. కొప్పెర పుల్లారావు.కుప్పాల తిరుపతయ్య. బి సుబ్బారావు వి వెంకటేశ్వరరావు నాగరాజు. తదితరరైతులు అధిక సంఖ్యలో పాల్గొని జీవో కాపీలను దగ్ధం చేశారు

ప్రజా సంఘాల ఆటలు పోటీలు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా గ్రామస్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం అభినందనదాయకమని ఖమ్మం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీప అన్నారు. మండలంలోని షేర్ మహ్మద్ పేట గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఆవాజ్ మరియు ప్రజానాట్యమండలి సంయుక్తాధ్వర్యంలో గ్రామస్థాయి ఆటల పోటీలలో భాగంగా ఆదివారం కబడ్డి పోటీలను ప్రముఖ సీనియర్ న్యాయవాది కాసరగడ్డ నాగేశ్వరరావుతో కలిసి దాసరిగడ్డ దీప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్ రామనాథం, షేక్ గౌస్ మియా, షేక్ బడే మియా, కె రవికుమార్, కె శ్రీనివాసరావు, ప్రణయ్ తేజ, ఎస్ నాగమణి, కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రసన్న వేంకటేశ్వర స్వామి మందిర ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సీతారామపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద సంక్రాంతి సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. భోగిమంటలు, రంగు రంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలతో శ్రీనివాసరావు వీధి అంతా పండగ వాతావరణం నెలకొంది. స్థానికులు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణతో కనుమరుగవుతున్న ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకకగా నిలిచారు. పండగ వాతావరణంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. వైభవంగా గోదాదేవి కళ్యాణం: వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణము వైభవంగా జరిగింది. ట్రస్ట్ నిర్వాహకులు పర్యవేక్షణలో వి.రామకృష్ణారావు దంపతులు, ఎస్వీ రమణదంపతులు, చందవరపు శ్రీనివాసరావు దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

నందిగామలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ పట్టణ శివారు పల్లగిరి వద్ద - ఐతవరం వద్ద ఏర్పాటుచేసిన సంక్రాంతి వేడుకల్లో ఆదివారం స్థానిక ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపు కోవాలి సంక్రాంతి ప్రజలందరికీ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి. జీవహింస లేకుండా సాంప్రదాయ పోటీలు నిర్వహించుకోవాలి తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు జరపాలి.ప్రతి ఏటా నందిగామ నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణంలో ఆహ్లాదకరంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి సంబరాల్లో యువకులు వివాదాల జోలికి పోకుండా సోదర భావంతో మెలుగుతూ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. స్థానిక సెయింట్‌తెరిస్సా పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో పలువురు మహిళలు, యువతులు పాల్గొని, రంగవల్లులు తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో ప్రథమస్థానం పొందిన కె.గీతికకు రూ.20వేలు, ద్వితీయ విజేత రాణికి రూ.12వేలు, తృతీయ విజేత మోహినికి రూ.8వేలు నగదు బహుమతులు అందించటంతోపాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక బహుమతులు అందించారు. ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏలేశ్వరపు పద్మావతి, వెన్నమనేని సాయిసుధ, వల్లూరుపల్లి గిరిజారాణి, విశ్రాంత కళాశాల ప్రిన్సిపల్ ముంగా జయరాజు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. నిర్వాహకులు వీరమాచినేని కిరణ్, గుత్తా శివసుబ్రహ్మణ్యం, కృష్ణకుమారి, విష్ణు, కందుకూరి మోహన్ తదితరులు పోటీలను పర్యవేక్షించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-ఎ.కొండూరు : మండల కేంద్రమైన పాత కొండూరులో ఆదివారం సర్పంచ్ వెంపాటి రజిని నరసింహారావు స్వగృహం వద్ద ప్రవాస భారతీయుడు దేవరపల్లి అగ్గి రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవాస భారతీయులు అగ్గి రామయ్య మాట్లాడుతూ తాను విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తానని, ఇంజనీరింగ్, మెడికల్, చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించానని, ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతర దేశాల్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా స్థిరపడ్డారన్నారు. ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్ మెడిసిన్ విద్య చదువుతున్న నిరుపేద విద్యార్థులకు తనకు తోచిన ఆర్థిక సాయం అందించి చేయూతనందిస్తానన్నారు. తాను కూడా నిరుపేద కుటుంబంలో జన్మించి కేరళలో ఐటీ రంగంలో ఆర్ఈసి విద్యనభ్యసించి సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడి ఉన్నత స్థాయికి చేరుకున్నానని తెలిపారు. రాజకీయపరంగా ప్రజా సేవ చేయాలనే దృఢ సంకల్పంతో స్వదేశానికి వచ్చి పుట్టిన గడ్డపై మమకారం తీర్చుకోవాలని ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. జగన్ ఆశీస్సులు,దేవుని కృప ఉంటే తనకు సీటు తప్పకుండా వస్తుందని, ప్రజలకు ప్రజాసేవ చేసే భాగ్యం కలుగుతుందనితన మనోభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ వెంపాటి రజిని, నరసింహారావు, వైసిపి నాయకులు దండుగుల శివ పాల్గొన్నారు.

గొట్టుముక్కలలో వైసీపీ జెండా ఎగరాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: రానున్న ఎన్నికల్లో గొట్టుముక్కల గ్రామం నుండి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కి భారీ మెజారిటీ రావాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. గొట్టుముక్కల గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులతో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గొట్టుముక్కల వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా గుదే అక్కారావు, కన్వీనర్ గా తంగళ్ళమూడి రామారావు, సొసైటీ అధ్యక్షుడిగా ఆలోకం శ్రీనివాసరావు నియమిస్తున్నామన్నారు. గ్రామంలో స్వార్థ రాజకీయాల కోసం కొందరు పార్టీని వీడి వెళ్లారు పార్టీ వారికి ఏమి అన్యాయం చేసిందో చెప్పాలి పార్టీ పరంగా, వ్యక్తిగతంగా వారికి ఎంతో మేలు చేశాం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వల్ల గ్రామంలో ఏ ఒకరికి నష్టం జరగలేదు గొట్టుముక్కల నుండి ఎవరు వచ్చినా పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరికి మేలు చేశామని అన్నారు.వేరే నియోజకవర్గాలకు చెందిన నాయకుడు గురించి ఈ గ్రామంలో పార్టీ మారాం అని ఏ విధంగా చెప్పుకుంటారు పార్టీని ఎవరు వీడి వెళ్లిన ఇక్కడ వైయస్ జగనన్న బొమ్మ శాశ్వతం ఆ జగనన్న ఫోటో నే మేలు చేస్తుంది ఆ జగనన్న ఫోటోనే గెలిపిస్తుంది. గొట్టుముక్కల గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి జగనన్న ప్రభుత్వం ప్రతి ఇంటికి మేలు చేసింది ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించింది వ్యక్తిగతంగా మేము ప్రతి ఒక్కరికి మంచి చేశాం ప్రజల గెలిపిస్తారు. గొట్టుముక్కలలో ఆ కుటుంబ సభ్యులు ఎందుకు పార్టీని వీడి వెళ్లారో వారికి పార్టీ అన్యాయం చేసిందని మద్దులమ్మ తల్లి సాక్షిగా ప్రమాణం చేయాలి మేము వారికి మేలే చేశామని ధైర్యంగా చెబుదాం గొట్టుముక్కల గ్రామస్తుల కోరిక మేరకు మద్దులమ్మ తల్లి ఆలయానికి మా హయాంలో రోడ్డు ఏర్పాటు చేశాం.గత తెలుగుదేశం ప్రభుత్వంలో గొట్టుముక్కల గ్రామం అంటే గొడవలకు కొట్లాటలకు పెట్టింది పేరుగా ఉండేది. 3 దశాబ్దాలు నందిగామను పాలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దులమ్మ తల్లి ఆలయానికి రోడ్డు వేసిన పాపాన పోలేదు మేము అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలుగా గొట్టుముక్కల లో చిన్నపాటి గొడవ కూడా లేకుండా ప్రశాంతమైన పరిపాలన చేశాం.గత తెలుగుదేశం పార్టీ హయాంలో గొట్టుముక్కల లో వైసీపీ నాయకుడిని రోడ్డు మీద హత్య చేశారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై టిడిపి నేతలు దాడులకు తెగ్గబడ్డారు కానీ మేము గెలిచాక ఒక్క దాడి కానీ చిన్న గొడవ కానీ చేయకుండా శాంతి యుతంగా ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ పరిపాలన చేశాం మంచి చేసిన వారికి ప్రజల దీవెనలు ఆ దేవుడు ఆశీస్సులు ఎప్పుడూ అండగా ఉంటాయి.ప్రజలకు మరింత సేవ చేద్దాం మరోసారి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించు కుందాం డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని మరోసారి ఎమ్మెల్యే చేసుకుందాం. స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగుల వర్గాల అభివృద్ధే లక్ష్యం : బండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అట్టడుగుల వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేయాలని అధ్యక్షులు బండి ఆది నరేంద్ర అన్నారు. ఆదివారం రెల్లిల విద్య, ఉద్యోగ, ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో ప్రాధన్యాత కల్పించాలని విజయవాడ అంబేద్కర్ భవన్‌లో 2024 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రెల్లి కులస్తులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. రానున్న కాలంలో రెల్లి ఉనికి చాటిచెప్పే గొప్ప కార్యక్రమాలకు ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదాయపన్ను శాఖ విశ్రాంత ఉద్యోగ వడ్డాది అప్పలరాజు డైరీని ఆవిష్కరించారు. తదితర నాయకులు రెల్లికులస్తుల అభివృద్ధి పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దలాయి ఆడమ్స్, బంగారు వెంకటేశ్వరరావు, డాక్టర్ సుజాత, వడ్డాది శారదరావు, యర్రంశెట్టి శ్రీనివాసరావు, మీసాల గోపి, కోన శివ గణేష్, బండి లక్ష్మీనారాయణ, ముత్యాల అనిల్, మాదుగుల గణేష్, అర్జి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

- లేకుంటే కేసీఆర్‌కు పట్టిన గతే జగన్‌కు పడుతుంది
- ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకుల హెచ్చరిక
- భోగి మంటల్లో నోటిఫికేషన్ల తప్పుడు ప్రకటనలు దగ్ధం

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేనిపక్షంలో తెలంగాణలో నిరుద్యో గులను మోసం చేసిన కేసీఆర్‌కు పట్టిన గతే ఏపీలో జగన్‌మోహన్ రెడ్డికి పడుతుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, ఎస్‌కే వలి హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నోటిఫికేషన్‌పై తప్పుడు ప్రకటనలు చేస్తూ జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భోగి పండుగను పురస్కరించుకుని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తప్పుడు ప్రకటనల ప్రతులను ఆదివారం భోగి మంటల్లో వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చైతన్య, వలి మాట్లాడుతూ గ్రూప్-2 ఉద్యోగాలకు ఈ ప్రభుత్వంలో ఇదే మొదటి నోటిఫికేషన్ కావడంతో నిరుద్యోగుల ఇబ్బందులు గమనించి వయోపరితిని 45 ఏళ్లకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో గరిష్ట పరిమితి 44 సంవత్సరాలుగా ఉందని గుర్తుచేశారు. నాలుగేళ్ల నుంచి నోటిఫికేషన్స్ కోసం అభ్యర్థులు నిరీక్షించారని, ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు హడావుడిగా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే డీఎస్సీ ఎందుకు విడదల చేయలేదని, పైగా యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టులకు నోటికేషన్ ఇచ్చినా రోస్టర్ పాటించకుండా రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ మార్చి 17న, గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 25న జరుగుతాయని ఏపీపీఎస్సీ ప్రకటించిందని, ఆ తరువాత మెయిన్స్‌కు 3 నుంచి 6 నెలల సమయం ఇచ్చారన్నారు. దీంతో వైసీపీ ప్రభుత్వంలో ప్రిలిమ్స్ మాత్రమే జరుగుతాయని, ప్రిలిమ్స్ ఫలితాలు ఎన్నికల తరువాతే వచ్చే అవకాశం ఉందని చెప్పారు. నోటిఫికేషన్ విడుదల చేసి కనీసం విద్యార్థులకు సమయం ఇవ్వకుండా తొందరగా పరీక్షలు ఏర్పాటు చేయడం సరైంది కాదని అన్నారు. వైసీపీ హయాంలో పరీక్షలు నిర్వహించి తరువాత ప్రభుత్వం మారితే విద్యార్థుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రిలిమ్స్ పరీక్షా తేదీని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ విడుదల చేసి,యూనివర్సిటీ నియామకాలలో రోస్టర్ సక్రమంగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అభ్యర్థులను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు. ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి బి.శశి మాట్లాడుతూ తక్షణమే జగన్ ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు బన్నీ తదితరులు పాల్గొన్నారు.

'కామినేని బేబీ బ్లిస్'తో గర్భిణీలకు ఆధునాతన వైద్యసేవలు

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట): కామినేని హాస్పిటల్ అధునాతన వైద్య సేవలను కామినేని బేబీ బ్లిస్ పేరుతో గర్భిణీ స్త్రీలకు అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు కామినేని హాస్పిటల్స్‌లోని లాపరోస్కోపిక్ సర్జన్, కన్సల్టెంట్ ప్రసూతి శాస్త్రం, గైనకాలజిస్ట్ డాక్టర్ బీ. శాంతి ప్రియ తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భధారణ సమయంలో ప్రత్యేక సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. "గర్భధారణ అనేది స్త్రీ జీవితంలో ఒక ప్రత్యేకమైన, సున్నితమైన దశ, సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించడం చాలా అవసరమన్నారు. కామినేని బేబీ బ్లిస్ అనేది ప్రతి తల్లికి సంతోషకరమైన, ఆరోగ్యకరమైన గర్భధారణ ప్రయాణాన్ని నిర్ధారించడానికి మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. కామినేని బేబీ బ్లిస్ ప్యాకేజీ ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ జి మధురిక, డాక్టర్ చిట్టూరి వెంకట సాయి అఖిల్, డాక్టర్ ఏ. కృష్ణకాంత్ లు పాల్గొన్నారు.

ఈ శీతాకాలంలో బాదం ఆధారిత ఆరోగ్యకరమైన డెజర్ట్‌ని ప్రయత్నించండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆహారం, డెజర్ట్లను ఆస్వాదించడానికి అనువైన ఒక సీజన్. ముఖ్యంగా మీరు మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులతో బాధపడుతూ వున్నట్లయితే, మీరు తినే తీపి వంటకాల గురించి జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. మీరు ఈ చలికాలంలో ఏదైనా తీపి పదార్థాలను కోరుకుంటుంటే, రుచికరమైన బాదం, క్యారెట్ హల్వా రెసిపీని ప్రయత్నించండి. మీ ఆహారంలో క్యారెట్లను చేర్చుకోవడానికి ఇది మంచి సమయం ఎందుకంటే అవి ఈ సీజన్లో ఎక్కువగవస్తాయి. ఆరోగ్యకరమైన రీతిలో దృష్టిని ప్రోత్సహించడం, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, గుండె ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇవి అందిస్తాయి. అదనంగా, కొన్ని బాదంపప్పులను వంటల్లో చేర్చడం వల్ల రుచి పరంగా మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని, పోషక లక్షణాలను పెంచుతుంది. బాదంపప్పును క్యారెట్తో కలిపి హల్వా చేయడం చాలా వంటకం మాత్రమే కాదు, చాలా రుచికరమైన ఆరోగ్యకరమైనది కూడా. ఈ బాదములలో విటమిన్ ఈ, మెగ్నీషియం, ప్రోటీన్, రిబోఫ్లావిన్, జింక్ వంటి 15 ముఖ్యమైన పోష కాలు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శ క్తిని అందించటం మాత్రమేకాకుం డా, కండర ద్రవ్య రాశి పెరుగుదల, నిర్వహణకు దోహదం చేసా కూడాయి. ఈ శీతా కాల సులభమైనంలో మీరు తయారుచేసే వంటలలో కొన్ని బాదంపప్పులను జోడించడం వల్ల చర్మం, గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది.

దేశ రక్షణలో ఎనలేని సేవలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశ రక్షణలో ఎనలేని సేవలు చేసిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి యం,బాల చెన్నారెడ్డి,సుమతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఆదివారం ఆర్మీ దినోత్సవ సందర్భంగా బి ఆర్ టి ఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్, కార్యదర్శి కొండాయ గుంట రాము, కోశాధికారి గుర్రం ఏడు కొండలు, యం,చెన్నారెడ్డి, కాటూరి రంగ నాథ్ . ఈ సందర్భముగా డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ దేశ రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన సైనికుల సేవలను కొనియాడారు.ఈ సందర్భముగా యం బాల చెన్నారెడ్డి, సుమతి దంపతులకు సత్కరించడం సంతోషకరమని అన్నారు.

దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సంక్రాంతి పురస్కరించుకుని పేద పిల్లలకు హెల్పింగ్ టూగెదర్ 2009 గ్రూప్ స్వచ్ఛంధ సంస్థ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వహకులు మాట్లాడుతూ సంక్రాంతి పురస్కరించుకుని పిల్లలకు నూతన వస్త్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అందరూ మంచి క్రమశిక్షణతో ఎదిగి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లలకు సంక్రాంతి శుభాక్షాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షఫీవుల్లా, హేమంతరావు, సరస్వతి, వసంతకుమార్, రాము, మక్బూల్, మల్లిక, దూండి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

గౌరీశంకర్‌కు నాదేండ్ల భరోసా

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): జనసేన పార్టీ స్టేట్ ఆఫీస్ మంగళగిరిలో పిసిసి అధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని 47వ డివిజన్ అధ్యక్షుడు గౌరీ శంకర్ అన్నారు. పది రోజుల క్రిందట నా మీద స్థానిక వైసిపి కార్పొరేటర్ గోదావరి గంగా, వారి కుటుంబ సభ్యులు చేసినటువంటి దాడిని నాదెండ్ల మనోహ తెలుసుకొని, నన్ను పిలిపించి వివరాలన్నీ తెలుసుకొని, పార్టీ లీగల్ సెల్ తో కూడా మాట్లాడి ఎఫ్‌ఆర్ కాపీని కేసు స్వభావం, పూర్వాపరాలు, పూర్తి వివరాలు తెలుసుకొని, నాకు భరోసాను కల్పిస్తూ పార్టీ అభివృద్ధి కోసం ముందుకు వెళ్ళమని, ఎల్లప్పుడు నీకు పార్టీ అండగా ఉంటుందని మనోహర్ చెప్పటం నాకు చాలా ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. మాపై పశ్చిమ నియోజకవర్గం లో జరుగుతున్న దుష్ప్రచారాలను కూడా వారికి తెలియజేయడం జరిగిందన్నారు. నాకు భరోసాని కల్పించి ధైర్యంగా పార్టీలో ముందుకు వెళ్ళమని, మీకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని నాదెండ్ల మనోహర్ మాట ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నారు.

వాడవాడలా భోగి వేడుకలు

విశాలాంధ్ర - పమిడిముక్కల: పండుగల అన్నింటి కంటే సంక్రాంతి పండుగ పెద్ద పండుగ గా జరుపుకుంటారు. ఆదివారం తెల్లవారుజామున నుంచే వయోభేదం లేకుండా భోగిమంటలు వేసి కీర్తనలు గానం చేశారు. అందరూ సాంప్రదాయ బద్ధంగా చీరలు,పంచెలు యువతులు లంగాఓణీలు ధరించి తెలుగు తానాన్ని చాటారు.మండలం లోని వైష్ణవ ఆలయాల్లో నెలరోజుల నుంచి ధనుర్మమాసం నిర్వహించి భోగి రోజు శ్రీగోదారంగనాథుని కళ్యాణం నిర్వహిస్తారు.మంటాడ లో శ్రీవేంకటేశ్వరుని స్వామి వార్ల దేవస్థానము, శ్రీరంగపురం లో శ్రీ రఘనాయక స్వామి ఆలయంలో గోదాకళ్యాణం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు విరివిగా పాల్గొన్నారు.

అందరూ గిరిజనులే! కానీ కొందరికే ఎస్టీ రిజర్వేషన్

విశాలాంధ్ర-తాడేపల్లి : అందరూ గిరిజనులే! కానీ కొందరికే ఎస్టీ రిజర్వే షన్‌లని ఆదివాసీ మేధావుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయ వాది అనుముల వంశీకృష్ణ అన్నారు. ఆదివారం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆదివాసీ మేధావుల వేదిక రాష్ట్ర కమిటీతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అరకు పార్లమెంటు సీటును మైదాన ప్రాంత గిరిజనులకు ఇవ్వాలని, 7 ఎస్టీ శాసనసభ నియోజక వర్గాలలో 3 సీట్లు మైదాన ప్రాంత గిరిజనులకు ఇవ్వాలని బీజేపీ, వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలను డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ్యుల సంఖ్య 119కిగానూ 12 ఎస్టీ శాసనసభ సీట్లను తెలంగాణకు విభజించారని ఆంధ్ర ప్రదేశ్‌కు 175 శాసనసభ నియోజకవర్గాలకు గానూ కేవలం 7 ఎస్టీ శాసనసభ సీట్లను మాత్రమే కేటాయించి ఏపీ గిరిజనులకు తీవ్ర ద్రోహం తలపెట్టారన్నారు. చట్టసభలలో స్థానంలేని మైదాన ప్రాంత గిరిజనులకు ప్రత్యామ్నాయ ంగా రాజ్యసభ ఇవ్వాలని అన్నారు. సమావేశంలో వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది పులుగు మల్లికార్జున రావు, కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయవాది మేదర శివ ప్రసాద్, మైదాన ప్రాంత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాసు శ్రీనివాసరావు, గిరిజన ఐక్య సాధన సమితి అధ్యక్షులు మూడ్ కేశవ నాయక్, పులిబంద శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కుల చట్ట జీవో కాపీలు దగ్ధం



విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన... ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా మారనున్న భూ యాజమాన్య హక్కుల చట్ట జీవో కాపీలను భోగి మంటల్లో దగ్ధం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ

రేపు మానికొండ ముత్యాలరావు 43వ వర్ధంతి

విశాలాంధ్ర-తాడేపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ అమరజీవి కామ్రేడ్ మానికొండ ముత్యాలరావు 43వ వర్ధంతి సభ ఈ నెల 16న ఉదయం 10 గంటలకు తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో జరుగుతో ందని సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కామ్రేడ్ మానికొండ ముత్యాలరావు వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.

5వ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన బోనబోయిన

విశాలాంధ్ర-తాడేపల్లి : నారా లోకేష్ సొంత నిధులతో తాడేపల్లి పట్టణం మహానాడు 18వ రోడ్డులోని సుందరయ్య నగర్‌లో రూ.3 లక్షలతో ఏర్పాటు చేసిన అత్యాధునాతన మినరల్ వాటర్ ప్లాంట్‌ను తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావులు టీడీపీ, జనసేన నాయకులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల సుందరయ్య నగర్ నివాసితులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నారా లోకేష్ నియోజకవర్గంలో జలధార పేరుతో తాగునీటి కష్టాలను తీర్చుతున్నారని అన్నారు. తాగునీటి కోసం ఇబ్బందిపడుతున్న ప్రజలకు సురక్షిత మంచినీరు ఉచితంగా అందించేందుకు నారా లోకేష్ జలధార పేరుతో మొత్తం 5 మినరల్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రజలకు సేవ చేయకుండా వ్యాపారాలు చేసుకోవడానికి వెళ్ళిపోతే ఓటమి చెందిన లోకేష్ నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. పక్కనే సీఎం నివాసం ఉన్నప్పటికీ పేద ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శిం చారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయ కర్త నందం అబద్దయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాసరావు, అమరా సుబ్బారావు, దామర్ల రాజు, తోట పార్థసారథి, బెజ్జం కుమార్, కుర్రాపాటి విజయ్ కుమార్, దర్శి హరికృష్ణ, ఇట్టా భాస్కర్, గాదె శ్రీనివాసరావు, చిన్నపోతుల చిన్నా తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందు తాగి యువకుని ఆత్మహత్య

విశాలాంధ్ర-తాడికొండ : కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుమందు తాగి యువకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాడికొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గరికపాడు గ్రామానికి చెందిన గరికపాటి మోజెస్ 26 సంవత్సరాలు అనే యువకునికి నరసరావుపేటకు చెందిన సుష్మాకు ఏడాది క్రితం వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య నిత్యం కీచులాటలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుష్మ నరసరావుపేట పోలీస్ స్టేషన్‌లో భర్త మోజెస్‌పై ఫిర్యాదు చేసింది. మనస్థాపానికి గురైన మోజెస్ స్వగ్రామం గరికపాడు చేరుకొని ఆదివారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మోజస్‌కు గతంలో మరో యువతితో వివాహం జరగగా ఆమె మరణించింది. సుష్మాను రెండవ వివాహం చేసుకున్నాడు. మోజెస్ తల్లి దేవమ్మ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

అంబరాన్నంటిన జీఎంసీ సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగర పాలక సంస్థ సంక్రాంతి సంబరాల్లో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో భోగి సందర్భంగా ఆదివారం చేపట్టిన సంబరాలు అంబరాన్నం టాయి. ఉదయాన్నే భోగి మంటలు వెలిగిం చడంతో సంబరాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. సంబరాల సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన భోగి మంటలు, పండుగ వాతావరణంను తలపించేలా రంగ వల్లులు, చెరుకు గడల అలంకరణ, అతిధులకు సన్నాయి మేళా లతో స్వాగతం, గంగిరెద్దుల, డప్పు కళాకారుల విన్యాసాలు, కోడి పుంజుల ఆటలు, చిన్నారులకు భోగి పండ్లతో నగరవాసులకు గత సంస్కృతీ, సంప్రదా యాలను జ్ఞప్తికి తెచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లా డుతూ పండగల సందడి అంటే పల్లెటూర్లేనని, గుంటూరు నగరపాలక సంస్థ సంక్రాంతి సంబరాలతో నగరవాసులకు కూడా పండగ వాతావరణం తెచ్చింద న్నారు. నేటితరానికి నాటి సంస్కృతీ, సంప్రదాయాలను తెలియచేసేలా సంబ రాలు జరుగుతున్నాయని, నగరవాసులు కుటుంబ సభ్యులతో సంబరాల్లో పాల్గొని సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగువారికి అతి ప్రదానమైన పండగ అని, కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి సొంత గ్రామాలకు వచ్చి పండగ జరుపుకుంటారన్నారు. ఎంపీ(రాజ్యసభ) అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తన పంట చేతికి వచ్చిన సందర్భంగా ఆనందంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి అని, అటువంటి పండుగ గుంటూరు నగరంలో జరుగుతుందని, నగర ప్రజలు సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ఆస్వాదిం చాలని అన్నారు. అనంతరం మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యేలు మద్దాలి గిరిధర్, ముస్తఫాలు పాటలకు నృత్యాలు చేస్తూ హరిదాసు వేషధార ణతో ప్రజలను అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్‌ఈ సుందర రామిరెడ్డి, డీఈఈ మహ్మద్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...

సాయంత్రం 6 గంటల నుంచి చిన్నారుల కూచిపూడి, భరత నాట్యాలు, జుంబా డ్యాన్స్‌తో ప్రేక్షకులు మైమరచిపోయారు. జబర్దస్త్ ఇమ్మానుయెల్‌చే ఆనందో బ్రహ్మ కామెడీ, వెంకి మంకీ టాకింగ్ డాల్, జబర్దస్త్ ఆనంద్‌చే మిమిక్రి, డాన్స్ క్రి, హాస్యవల్లరి, జబర్దస్త్ శాంతి స్వరూప్ ఆట పాట కామెడీ టానిక్, జబర్దస్త్ కిరణ్, వెరైటీ డ్రెస్సింగ్ డాన్స్, హేలోమేన్ షో, టు హెడ్స్ డాన్స్, ప్రముఖ మేజీషియన్ శ్యాం డోవ్ యాక్ట్ మ్యాజికల్ షోలు నగరవాసులను అలరించారు.

సీఎం దుర్మార్గాలన్ని భోగి మంటల్లో కాలిపోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గాలన్నీ భోగి మంటల్లో కాలిపోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆకాంక్షించారు. కీడు తొలగాలి-ఏపీ వెలగాలి అన్న సంకల్పంతో ఆదివారం తెల్లవారుజామున కోవెలమూడి రవీంద్ర అధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్ సెంటర్‌లో భోగి మంటలు వేసి అందులో రాష్ట్ర సమస్యల ఫోటోలు, ముఖ్యమంత్రి అబద్దపు హామీలు, చంద్రబాబు అక్రమ కేసు యఫ్.ఐ.ఆర్ కాపీలను భోగి మంటల్లో వేసి తగలపెట్టటం జరిగింది. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి వికృత చేష్టలు కక్ష సాధింపులతో రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. సంక్రాంతి రోజున అంగన్వాడీలను సీఎం జగన్ రోడ్డున పడేశారని, యువతకు ఉపాధి కల్పించేలా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తానన్నారన్నారు.,కార్యక్రమంలో టీడీపీ నేతలు ఈరెంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరావు, వినోద్, సభాపతి, లాంవర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టైడ్ గ్రాంట్ కింద రూ.41 కోట్లు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 15వ ఆర్థిక సంఘం నిధులను టైడ్ గ్రాంట్ కింద రూ.41 కోట్లను ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయితీలకు నాలుగు రోజుల్లో జమ కానున్నాయని ఉన్నతాధికారులు తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తరిమెల కృష్ణమోహన్‌లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ జీఓను అనుసరించి పరిపాలనా అనుమతులను గ్రామ పంచాయితీలకు కమిషనర్ ప్రొసీడింగ్స్‌ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నిధులను జీతాలుకు..అభివృద్ధి కార్యక్రమాలకు 15వ ఆర్థిక సంఘం నిబంధనల ప్రకారం ఖర్చు పెట్టాలని వారు తెలియజేశారు.